17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 10 మార్చి 2024 పేజీలు : 9



ధరణిలో చోటు చేసుకున్న పొరపాట్లపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుండి 9 వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు రెవెన్యూ అధికారులు హాజిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకొన్న అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడికక్కడే రికార్డులు పరిశీలిస్తున్న ఫరూఖ్ నగర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సలీం. చిత్రంలో ఫిర్యాదు చేసుకున్న రైతులు, గ్రామ పెద్దలు ఉన్నారు. – మేజర్ న్యూస్, షాద్ నగర్.



## హైదరాబాద్ నలు వైపులా ఒకే విధమైన అభివృద్ధి

# మాతో పెట్టుకుంటే చింతపండే

### మేడ్చల్ సభలో సి.ఎం. రేవంత్ రెడ్డి హెచ్చరిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( మార్చి,0 9): హైదరాబాద్ నలు వైపులా ఒకే విధంగా అభివృద్ధి జరగాలన్నా,మెట్రో రైలు,ఐటి కంపెనీలు మేడ్చల్‌కు రావలంటే మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ సీటు కాంగ్రేస్ గెలవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మిగతా 3లో

## శాంతివనం పార్కులో

# అగ్ని ప్రమాదం

- ఆకతాయిల పనిగా అనుమానం
- మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 09): పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని శాంతివనం పార్కులో ఆకతాయిల చేష్టలతో పార్కులో మంటలు చెలరేగాయి. స్తానికులు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... శనివారం మద్యాహ్నం పార్కులో ఓ వైపు మంటలు వ్యాపించాయని సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనె ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో హుటా హుటినా ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేశారు. అకతాయిల చేష్టలతోనె మంటలు చెలరేగి ఉంటాయని ముఖ్యంగా కొందరు టికెట్ విషయంలో తమతో రోజు ఎవ్వరో ఒకరు గోడవలకు దిగుతున్నారని అందులో కావాలనే ఎవరో ఒకరు చేసి ఉంటారని సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు మిగతా 2లో

## రెవెన్యూ కార్యాలయంలో

# ప్రైవేట్ వ్యక్తి ప్రమేయం ఏమిటి




కొందుర్గు తహసీల్దార్ కార్యాలయం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 09 ) : ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయంలో ఓ ప్రైవేట్ వ్యక్తి వచ్చి దర్జాగా కుర్చిపై కూర్చోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ వెలుపల ఉంటే ఏమి

### ఆ దిశగా విచారణ మొదలు పెట్టిన అధికారులు

కాదు.. కానీ రికార్డు గదితో పాటు ఇతర విబాగల్లో ఉంటూ ఎవరికి కావాల్సిన వారికి ఇస్తుంటారు. కార్యలయ అధికారుల ప్రమేయం లేకుండా ప్రైవేటు వ్యక్తి అంత దర్జగా ఎలా ఉంటారోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రైతులకు కావాల్సిన ఆర్ఓఆర్ పహానీలు ఇవ్వాలంటే సంబందిత డిప్యూటి తహసీల్దార్ సంతకాలు తీసుకోవాల్సి ఉంటుందని, మరి అధికారికి తెలియదా అతను ప్రైవేటని, ఎలా కార్యాలయంలో ఉండనిచ్చారో చెప్పాలని ప్రజలు పేర్కోన్నారు. ఆర్మి జవాన్‌కు ఆర్ఓఆర్ పహానీలు ఇచ్చేందుకు ఏకంగా రూ. 40వేలు లంచం అడగడం ఎమిటని ప్రజలు మండి పడుతున్నారు. తహసీల్దార్ ఏకంగా అంచాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని మండలంలోని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఇదే విషయంపై మండల తహసీల్దార్ రమేష్ కుమార్‌ను వివరణ కోరగా తాను గత కొంత కాలంగా విధులకు రాలేనని, కార్యాలయంలో ఏమి జరిగిందో తనకు తెలియదని, జరిగిన వాస్తవాన్ని నివేదిక తయారు చేసి ఉన్నత అధికారులకు పంపించినట్లు వివరించారు.

# మానవత్వం చాటిన నేతలు -మతి స్థిమితం లేని యువకుడికి సపర్యలు



## పోలీసుల ద్వారా పునరావాస కేంద్రానికి తరలింపు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 09) : ఎక్కడి నుండి వచ్చాడో ఏమో తెలియదు ఆ యువకుడు. మతి స్థిమితం సరిగ్గా లేదు, మాసిన బట్టలు, పెరిగిన గడ్డం, చూస్తే జాలి కలగక మానదు. గత రెండు నెలలుగా మండల కేంద్రంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై అటూ ఇటూ తిరుగుతూ, రోడ్డు పక్కన నివాస గృహల వారు పెట్టే కాసింత భోజనాన్ని తింటూ కాలం వెళ్ల దీస్తున్నాడు. దాన గుణం కలవారు ఎవరైన భోజనం కావాలా అని అడిగితే మాత్రమే తల ఊపే ఆ యువకుడు, వారు పెట్టి మెతుకులు తింటూ రోడ్డు పక్కనే రోజుకో చోట తలదాచుకుంటూ కాలం గడుపుతున్నాడు. ఎవరైన పలకరిస్తే ఒకటి రెండు మాటలు హిందీ భాషలో మాట్లాడుతాడు. ఎక్కడి నుండి వచ్చావు. నీ పేరేంటి, మీ తల్లిదండ్రులు ఎవరూ అంటే మోహిత్, కల్యాన్‌పూర్ అంటూ అమాయకంగా చూస్తుండిపోతున్నాడు. యువకుడి దీనస్థితిని చూసి చలించిపోయిన కడ్తాల్ చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాలాది అంజనేయులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్‌లు శనివారం ఉదయం మతిస్థిమితం లేని యువకుడిని ఎలాగైన ఆనాథ ఆశ్రమానికి గాని, తల్లిదండ్రుల వద్దకు గాని చేర్చాలని సంకల్పించారు. ఈ మేరకు ఆ యువకుడికి క్షవరం చేయించి, వేడి నీటితో స్నానం చేయించి, నూతన దుస్తులు తెప్పించి, కడుపు నిండా భోజనం పెట్టించారు. స్థానిక ఎస్.ఐ వరప్రసాద్‌ను కలిగి మతిస్థిమితం లేని యువకుడి పరిస్థితిని వివరించారు. యువకుడిని అనాథ ఆశ్రమానికి తరలించాలని వారు కోరారు. ఈ మేరకు ఎస్.ఐ వరప్రసాద్ మతిస్థిమితం లేని యువకుడితో మాట్లాడగా, తన పేరు మోహిత్, కల్యాణ్‌పూర్ అనగా వెంటనే ఎస్ఐ వరప్రసాద్ బీహార్‌లోని కళ్యాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు ఫోన్‌చేసి యువకుడికి సంబంధించిన సమాచారంతో పాటు యువకుడికి సంబంధించిన ఫోటోలు వాట్సాప్ ద్వారా అక్కడి పోలీసులకు పంపించాడు. ఈ యువకుడి గురించి వివరాలు తెలిస్తే తనకు సమాచారం ఇవ్వాలని ఆయన కళ్యాన్‌పూర్ పోలీసులకు సూచించాడు. ఆనంతరం కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ ఆదేశాల మేరకు మతిస్థిమితం లేని యువకుడిని పోలీస్ సిబ్బంది ద్వారా హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ అనాథశ్రమానికి తరలించారు. ఇది చూసిన స్థానికులు మానవతను చాటిన స్థానిక నాయకులతో పాటు, స్థానిక పోలీసులను శభాష్ అంటూ అభినందనలు తెలిపారు.

# పూర్వీకుల జ్ఞాపకార్థం భక్తులకు అన్నదాన కార్యక్రమం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి తమ పూర్వీకుల జ్ఞాపకార్థం శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో గత మూడురోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా జరిపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య , ఆలయకమిటి సభ్యులు, వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చి శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా కల్లు తిరుపతిరెడ్డి తాత, నాయనమ్మ కల్లు బుచ్చిరెడ్డి, కిష్టమ్మ, తల్లిదండ్రులైన కల్లు పార్వతమ్మ, జంగిరెడ్డిల జ్ఞాపకార్థం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయగా ఈ కార్యక్రమాన్ని ఆలయకమిటి సభ్యులు దండు శేఖర్‌గౌడ్, సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, ఏర్పుల తిరుపతయ్య, దండు తిరుపతయ్యగౌడ్, ఆలంపల్లి వెంకటేశ్వర్లుగుప్త, తోలు తిరుపతయ్య, కొండూరు వెంకటేష్‌గుప్త తదితరులతో కలిసి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా తమ



పూర్వీకుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆలయకమిటి సభ్యులు కల్లు తిరుపతిరెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , భక్తులు పాల్గొన్నారు.

# వెదిరె పాపిరెడ్డి సేవలు మరువలేనివి : కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పాపిరెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద నివాళులర్పించిన నేతలు



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 09) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వెదిరే పాపిరెడ్డి పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ నాయకులు అన్నారు. వెదిరే పాపిరెడ్డి 19వ వర్ధంతిని పురస్కరించుకొని ఆరుట్ల గ్రామంలో శనివారం ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాపిరెడ్డి పార్టీకి ఎనలేని కృషి చేశారని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయునిగా కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దిన గొప్ప ఉపాధ్యాయుడు పాపిరెడ్డి అని ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేశారు. పాపిరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు రావుల బాష, కార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్, మాజీ సర్పంచులు సుంకరి పండరీనాథ్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు వెదిరే హనుమంతు రెడ్డి, జెనిగే వెంకటేష్, ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, ఎడ్మ నరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్, సీనియర్ పంబాల బుగ్గరాములు, మాదగోని జంగయ్య గౌడ్, కుటుంబ సభ్యుడు వెంకటరమణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలో పునఃనిర్మితమైన రామలింగేశ్వరస్వామి, దుర్గాదేవి, గణపతి, హనుమాన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. రెండురోజులపాటు నిర్వహించిన ఉత్సవాలకు మాడ్గుల మండలంతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు , పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా ఉత్సవ నిర్వాహణ కమిటి నేత, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, ఉత్సవ నిర్వాహణ కమిటి ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, మూలవిగ్రహ అభిషేకం, అగ్నిప్రతిష్ఠ, అవాహిత దేవతా పూజలు, హోమాదులు, వేదస్వస్తి, అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు, శివపార్వతుల ఊరేగింపు, లింగోద్భవకాల అభిషేకం, అలంకరణ, శుక్రవారం మధ్యరాత్రి 1గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని కన్నులపండువగా జరిపించారు. ఆయా కార్యక్రమాలకు మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్,

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి ): అల్మాస్గూడలో శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు. అనంతరం రాత్రి జాగరణలతో నృత్య కళాకారుల అద్భుత నృత్యాలతో అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడుబోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు,కాలనీవాసులు, శ్రీనివాస్, మహిళలు,తదితరులుపాల్గొన్నారు.

## మల్లు రవికి ఎంపీ టికెట్ కేటాయించాలని

### దీప్ దాస్ మున్షీకి వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 9 )నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మల్లురవికి కేటాయించాలని కోరుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీప్ దాస్ మున్షి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీ అభివృాఎద్ధికి అహర్నిశలు కృాఎషి చేస్తున్న మల్లు రవికే టికెట్ కేటాయించాలని కోరారు. ఓడిన గెలిచిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని అహర్నిశలు పార్టీ అభ్యర్థుల గెలువులకు కృాఎషి చేస్తున్న ఆయనకే టికెట్ ఇస్తే తామందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని ఆమెకు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మాజీ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ ఖాదర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ రవీందర్ నాయక్ ఉన్నారు.

## శాంతివనం పార్కులో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి...

కొంత ప్రాంతం వరకు మంటలు చెలరేగాయని వెంటనె ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారని తెలిపారు. రాబోవు వెసవి కాలం దృష్టిలో పెట్టుకొని లోపల పక్షులు నివసిస్తున్న కారణంగా మరల ఇలా పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు అసలు కారకులైన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మీర్‌పేట్ మేయర్ అవిశ్వాస తీర్మానాన్ని

## బహిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి ): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీల మధ్య బలనిరూపణ ప్రజా సంక్షేమానికి సంబంధం లేకుండా ప్రతిపక్షాల ఆటగా మారినందున ఈ అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరిస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అవిశ్వాస తీర్మానం కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యులకు ఎటువంటి సంబంధం లేదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించినందున అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు అనుబంధ సంఘ సభ్యులు పాల్గొనకూడదని ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు అనుబంధ సంఘ సభ్యులు అవిశ్వాస తీర్మానంలో పాల్గొన్నట్లయితే వారు క్రమశిక్షణ నియమావళి ప్రకారం ప్రాథమిక సభ్యత్వం నుండి నిరవధికంగా బహిష్కృతులు అవుతారని చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు.

# 306.12 కోట్ల బ్యాంకు రుణాలను మహిళలకు అందజేత

● ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ● లక్షాధికారులుగా ఉన్న మహిళలను కోటీశ్వరులను చేస్తాం ● సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఈనెల 12వ తేదీన లక్ష మంది మహిళలతో సమావేశం ● పాఠశాల యూనిఫామ్ దుస్తులు కుట్టేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తాం ● విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటాం ● మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీలో 24 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం అందించాం



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 9) : ఐదు లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచి పేదలకు భరోసా కల్పించామని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ కు జీరో బిల్లును అందిస్తున్నామని, మహిళలకు రూ.1200లు ఉన్న గ్యాస్ సిలిండర్ని కేవలం రూ.500లకే అందిస్తున్నామని మేడ్చల్ మండలంలోని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకులు మహిళలకు రుణాలు ఇవ్వడం ఒకప్పటి మాటని నేడు మహిళలే బ్యాంకులకు రుణాలు ఇచ్చే స్థాయికి ఎదిగారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లాలోని మేడ్చల్ మండలం కండ్లకోయలో పరిధిలో ప్యారడైజ్ జంక్షన్ నుండి బోయినపల్లి డైరీ వరకు రూ.1580 కోట్లతో చేపట్టిన గ్రేటర్ సిటీకి మణిహారం, ఉత్తర తెలంగాణకు ముఖద్వారం అయిన ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన 7 స్టాల్స్ సందర్శించి తయారు చేసిన ఉత్పత్తులపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడుతూ వారు సాధించిన విజయాలను ప్రత్యక్షంగా వారిని అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా జీరో వడ్డీ రుణాలను అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను ఆడబిడ్డల పేరు మీదే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నుండి విజయ డైరీ పాల విక్రయ ఖాతాదారులకు నాలుగు శాతం అందించే బోనస్ ను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. లక్షాధికారులుగా ప్రగతి పదంలో దూసుకుపోతున్న మహిళలను కోటీశ్వరులుగా చేస్తామన్నారు. ఆనంతరం విద్యుత్ సబ్ స్టేషన్లలో స్థానికంగా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామన్నారు. ఈ నెల 12వ తేదీన సాయంత్రం సికింద్రాబాద్లోని పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షమంది మహిళలతో సమాజానికి మహిళా శక్తి ని చాటే దిశగా సమావేశం ఏర్పాటు మంది హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, ఐటీ, శాసనసభ వ్యవహారాలు శాఖామంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజన్, ప్రిన్సిపల్ సెక్రటరీ టు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దాన కిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హెచ్ఎండిఏ జాయింట్ సెక్రెటరీ ఆమ్రపాలి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్ నలువైపులా ఒకే విధమైన అభివృద్ధీ

● మాతో పెట్టుకుంటే చింత పండే
● మేడ్చల్ సభలో సి.ఎం. రేవంత్ రెడ్డి హెచ్చరిక



**మొదటిపేజీ తరువాయి...** అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది" అని స్పష్టం చేశారు.మాతో పెట్టుకుంటే చింతపండేనని సి.ఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని చెప్పే వారి నుద్దేశించి సి.ఎం. రేవంత్ రెడ్డి పై విధంగా వ్యాఖ్యానించారు.

శనివారం మేడ్చల్ – కండ్ల కోయ వద్ద సి.ఎల్. రేవంత్ రెడ్డి ఆరు లైన్ల ఎలివేటెడ్ కారిడార్ కు శంఖు స్థాపన చేశారు. అలాగే, ఇక్కడ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులతోనూ ఇంటర్ రాక్ట్ అయ్యారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తమ పార్టీ తెరువుకు ఎవరైనా వస్తే కార్యకర్తలు ఊరుకోరని కారం పోషి కొడతారని హెచ్చరించారు. మన దగ్గరలో ఉన్న ఫామ్ హౌజ్ ఉండదన్నారు. గత ప్రభుత్వం ఇక్కడి ఫ్లై వోవర్ల నిర్మాణం వాయిదా పడటంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పి.సి.సి అధ్యక్షులుగా ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు పోయి 65 మంది శాసన సభ్యుల సంపూర్ణ మెజారిటీతో గెలిచిన తమ ప్రభుత్వాన్ని ఆరు నెలల్లో కూల్చుతామని ప్రకటించారని, రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వాన్ని కూల్చే వేస్తే పామ్ హౌజ్ మిగులదని హెచ్చరించారు. మేమూ మాంచి వాల్లం కాబట్టి ప్రతి పక్షాలకు అవకాశం ఉచ్చినము. తెలంగాణ ఉద్యమంలో యువకులదే కీలక పాత్ర అని వారికి గత ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇచ్చిందా అని ప్రశ్నించారు. మేము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగాలు ఇచామన్నారు. ఇందులో 43 శాతం ఆడపిల్లలున్నారని చెప్పారు. శాసనసభకు రాకుండా పామ్ హౌజ్ లో పడుకునేవారికి రాబోయే ఎన్నికల్లో డిపాజిట్ రాదన్నారు. ధర్నాలు వద్దన్న వాళ్ళే ధర్నా చేస్తున్నారని, అది కూడా మీము అనుమతి ఇస్తేనే అని అన్నారు. మీ అయ్య ఉన్నప్పుడు ఎవరికైనా ధర్నాలకు, నిరసనలకు అనుమతులు ఇచ్చిండా...! అని బీఆరెస్ పార్టీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అలాగే, మహిళలకు ఎందుకు ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదనీ ప్రశ్నించారు. మెడి గడ్డ మెడి పండు అయ్యిందని, దానిని ఇప్పుడు రిపేర్ చేయిమంటున్నారని సి.ఎం చెబుతూ, అసలు అది పనికి వస్తుందో రాదో తెలియాలి కదా.. అని అన్నారు. అది గుర్తించటానికి నిపుణులు వచ్చింద్రని అన్నారు. ఎక్కడైనా పిల్లర్లు కుంగితే ఇల్లు ఉంటుందా....పది పిల్లర్స్ కుంగి పోయినవి. మేము కట్టినవి అట్లనే కృంగినవా... లక్ష కోట్లు పెట్టి కడితే ఎందుకు ప్రాజెక్ట్ కూలిపోయిందని సి.ఎం నిలదీశారు. ఇక్కడ జవహర్ నగర్ సక్క దిద్దలేదని, కోకాపేటలో భూములు ఎకారానికి వంద కోట్లు పోతుంటే ఇక్కడ ఎందుకు రావటం లేదనీ సి.ఎం ప్రశ్నిస్తూ, ఈ ప్రాంతం అభివృద్ధి చేయకపోవటం వల్లే ఇలా ఉందన్నారు. ఇక్కడ ఐటి రావాలి, అభివృద్ధి కావాల న్నారు. రాబోయే ఎన్నికల్లో ఎవ్వరినీ నమ్మవద్దని, ఈ ప్రాంతం అభి వృద్ధి నా బాధ్యత అన్నారు. రాహుల్ గాంధీని గెలిపిస్తే నిధులు తెచ్చి మేడ్చల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. మోడీ కి 400 సీట్లు వస్తే టి.డి.పి, పవన్ కళ్యాణ్ లతో పొత్తులు ఎందుకు అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్.డి.ఏ అతుకుల బొంత అని దానికి కాలం చెల్లిందన్నారు. మోడీని బిందకేసి కొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ధరలు పెరిగినా మోడీకి ఓట్లు వేస్తారా అని, ఈ టెలకు ఓట్లు ఎందుకు వేయాలి అని, ఆయన ఏమైనా మన దిక్కు చూసిండా, ఓట్లు ఎట్లా అడుగతున్నారని నిలదీశారు. నేను మీకు అండగా ఉన్నా , ఎవరికి భయపడవద్దు. మనతో ఎవరైనా పెట్టుకుంటే చింతపండు అవుతదని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ పరిధిలోని కండ్లకోయ లో జరిగిన ఈ మేడ్చల్ ప్రజా దీవెన సభకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. కాగా ఈ సభలో రాష్ట్ర మంత్రులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ , మంత్రి శ్రీధర్ బాబు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు మలి పెద్ది సుధీర్ రెడ్డి, మైనంపల్లి, మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు వరలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్ధమర్రి నర్సింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి మునిసిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ రెడ్డి, వోబిసి సెల్ జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్, జవహర్ నగర్ కార్పొరేటర్ నిహారిక లు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిదే విజయం

ఏర్పుల మహేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో భారీగా చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటెల రాజేందర్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 09)ః
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తీరుతుందని బోడుప్పల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేష్ అన్నారు. ఈ మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బోడుప్పల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల మహేష్,ఆధ్వర్యంలో చెంగిచెర్ల నుండి పెద్ద ఎత్తున యువకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.బి జె పి పార్టీ లో చేరిన వారు భరత్, వెంకట్ యాదవ్, రమేష్, వంశి కిరణ్, బిక్షపతి, భాస్కర్,సతీష్, శ్రవణ్ ముఖేష్, కిరణ్,అనిల్ బాబు, శ్రీధర్, విష్ణువులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. : వ్యక్తి మృతి



నుజ్జు నుజ్జు అయిన కారులో మృతి చెందిన విజయ్ శేఖర్

పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 09)ః ఎదురెదురుగా వస్తున్న లారీ కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పూడూరు మండల పరిధిలోని సోమన్‌గుర్తి గేటు సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విజయ్ శేఖర్(40) హైదరాబాద్‌లోని కూకట్ పల్లిలో క్యాటరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పరిగి మండల బసిరెడ్డిపల్లి గ్రామానికి తన తల్లి శివపార్వతి కలిసి వచ్చే తిరిగి రాత్రి వెళ్లిపోయాడు. మరుసటి రోజు తల్లి శివపార్వతి, భార్య విజయను తీసుకెళ్లడానికి తన కారులో (ఏపీ 29 బిటి 5813) శనివారం హైదరాబాద్ నుండి వస్తుండగా మార్గమద్యంలో సోమను గుర్తి గేటు వద్ద ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీ (కేఏ 32 సి 5862) బలంగా ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు కావడంతో అందులో ఉన్న విజయ్ శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసుధన్ రెడ్డి తెలిపారు. ఇది ఇలా ఉండగా... మన్నెగూడ పరిగి జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పీడ్ గన్స్ ఏర్పాటు చేసినప్పటికీ ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ ప్రమాదాలపై అధికారులు స్పందించి ప్రమాదాలను కట్టడి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



మృతదేహాన్ని ఆంబులెన్స్‌లో తరలిస్తున్న స్థానికులు

# బిజెపి దోమ మండల అధ్యక్షుడుగా అనంతయ్య



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః బీజేపి దోమ మండల నూతన అధ్యక్షుడుగా మోత్కుర్ గ్రామానికి చెందిన పోరల అనంతయ్యను జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి నియమించారు. గతంలో బీజేపీ అధ్యక్షుడుగా పని చేసిన శేరిరాంరెడ్డి పార్టీకి ఎన్నో సేవలను అందించినప్పటికీ, అతని పదవి కాలం ముగియడంతో నూతన అధ్యక్షుడిగా అనంతయ్యను నిమమించారు. అనంతరం నూనత అధ్యక్షుడు మాట్లాడుతూ... తనను నమ్మి పార్టీ మండల బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలో బీజేపీ పార్టీ అభ్యర్థి అత్యాధిక మెజార్టీ సాధించే దిశగా పని చేస్తానని ఆయన చెప్పారు.

# శివగంగా ఆలయంలో వీరేందర్‌గౌడ్ పూజలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 09):మహా శివరాత్రి సందర్భంగా శనివారం శ్రీరాజరాజేశ్వరాలయంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ..స్వామి వారి కృపాతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని భగవంతుని ప్రార్థిసున్నామనారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అల్లే కుమర్, ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆలయ డైరెక్టర్లు ఎం రాజేష్,కె జగన్, ఏ రాజేష్, ఏ సాయిలు,ఎస్ కన్నయ్య,కె శ్రీశైలం,మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్‌లు కూన యాదయ్య, ఈశ్వర్,మునగాపాటి నవీన్, కాకి కుమార్, సుధీర్‌గౌడ్,నాయకులు కర్రోళ్ల చంద్రయ్యముదిరాజ్,ఆనందం, పూర్ణచంద్రరెడ్డి, దోమ శ్రీనివాస్‌రెడ్డి సూర్యనారాయణ,ఏకలవ్వ,జంగయ్య, సత్యనారయణ, పరమేష్, మాక్కజీ,బిక్షపతి, సత్తయ్య, అశోక్, శ్రావణ్, మల్లేష్,రాజు, యాదయ్యగౌడ్, కటికల మైసయ్య,శ్రీకాంత్, మల్లేష్, ఈఓ మురళీకృష్ణ, పూజరులు వీరేశం ,కుమర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

## -కుంచం పెంటయ్య సన్స్ ఆధ్వర్యంలో అన్నదానం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 9) ః అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో జాతరకు వచ్చే భక్తుల కోసం కుంచం పెంటయ్య సన్స్ కుంచం శివకుమార్, కుంచం శ్రావణ్‌కుమార్, కుంచం నరేష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంచం కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేయించి శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలకు ఏ దానం ఇచ్చిన సంతృప్తి పర్చలేమని, అన్నదానం చేస్తే మాత్రం సంతృప్తి పరుచవచ్చున్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దేవస్థానం ఈవోకు సూచించారు. శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాకారం అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు పెంటయ్యగౌడ్, మంగలి శ్రీనివాస్, భక్తులు తదితరులు ఉన్నారు.

# పెద్దగోల్కొండలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం







శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 09) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో కొలువైవున్న శ్రీశ్రీ భగీరథ శివాలయం శివపార్వతుల కళ్యాణం జాతర కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉదయం గణపతి పూజ, వరలక్ష్మి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామి పూజ, శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనందరం శివపార్వతుల కళ్యాణం భక్తజన సందోహం మధ్య వ:బవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం తెలంగాణ దూందాం, రాత్రి 10 గంటలకు భజన సత్సంగ కార్యక్రమాలు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ప్రవీణ్ శర్మ, వడ్ల ఆచారి, రాంకింకర్ శుక్లలు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. గ్రామ సర్పంచ్ కామోనిబాయి లక్ష్మయ్య, దేవాలయ ఫౌండేషన్ ఛైర్మన్ ఆనేగౌని భాస్కర్ గౌడ్, దేవాలయ సలమాదారు బండారి సహదేవ్, అర్జున్‌రెడ్డి, వెంకటేశ్, రాఘవేందర్, సంతోష్, ఆలయ మాజీ పర్యవేక్షకులు సత్తయ్య, సంజీవ తదితరులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం





కందుకూరు,మేజర్‌న్యూస్ ( మార్చి 09): మహ శివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణమహోత్సవం వైభవంగా నిర్వహించారు. మండలం పరిధిలోని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కుర్నమోని జయేందర్ ముదిరాజ్ వ్యవసాయ క్షేత్రంలో వేద పండితులు రేవెల్ల రాజు శర్మ ఆధ్వర్యంలో శివలింగార్చన,స్పటికలింగం అభిషేకం, అలకంరణ ప్రత్యేకంగా నిర్వహించారు. అనంతరం జయేందర్, సుమలత దంపతులు శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మంజంగయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్‌రెడ్డి, ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, భక్తులు పాల్గొన్నారు.

## మణికొండ శ్రీరాంనగర్‌లో శివోహం ఆర్ట్ క్యాంప్




మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 09)ః మనికండ మున్సిపల్‌లని కాళిపట్నం ఆర్ట్స్ అకాడమీ వారు గత 8 సంవత్సరాలుగా శివరాతి సందర్భంగా నిర్వహి స్తున్న శివోహం ఆర్ట్ క్యాంప్ ఈ సంవత్సరం కూడా శ్రీరాంనగర్‌లోని కమ్యూనిటి హాల్‌లో నిర్వహించారు. ప్రపంచ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సుమన్ టివి సిఈఓ నిరుపమ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ చిత్ర కారిణీలు 16 మంది, చిత్రకారులు 16మంది పాల్గొన్నారని నిర్వాహకులు కాళీపట్నం ప్రతాప్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ రోజు ఉదయం 10 నుండి 1గంటల వరకు ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలని హెల్త్ క్యాంప్ బృందం ఆర్గనైజర్ బి.శివరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షులు మనోహార్, సంఘం సభ్యులు, వీ ఆర్ ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందెలక్ష్మణ్‌రావు, దిలీప్‌కక్కడ, 64కళలు.కామ్ ఎడిటర్ కళాసాగర్, సిని వినోదం.కామ్ ఎడిటర్ రాంబాబు, బాపూజీ బత్తుల తదితరులు పాల్గొన్నారు.

## రజకుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మోడరన్ దోభీ ఘాట్ స్థలం, నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్‌ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ రజక సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యేను కార్పోరేషన్ రజక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. సమస్యలకు పరిష్కారం చూపాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో రజకులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. వారి అభివృద్ధికి మోడరన్ దోబీ ఘాట్ స్థలం, నిర్మాణం చేపట్టేందుకు చొరవ చూపాలన్నారు. దీంతో చాలా వరకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ రజక సంఘం అధ్యక్షులు మురళి, రమేష్, బీజేఎంసీ ఉపాధ్యక్షులు అశోక్, సిహెచ్‌జీ యాదయ్య, సి.వెంకటేష్, కే.విజయ్, రాజ్‌కుమార్, ఎన్.భరత్‌కుమార్, ఆర్గనైజర్ పరుపుగాళ్లు రాజు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న

# ఎఫ్ టూ ఎఫ్ డాబా యాజమాన్యం

- భోజనప్రియులను ఆకట్టుకుంటున్న పరిగి-కొడంగల్ రోడ్డులోని ఎఫ్ టూ ఎఫ్ డాబా
- కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడంలో నో కాంప్రమైజ్ అంటున్న యజమాన్యం


ప్రశాంసపత్రం అందుకుంటున్న డాబా యాజమాన్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి09)ః ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని గడ్డి, పరిశుభ్రతతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ పత్రం అందుకున్నారు ఎఫ్ టూ ఎఫ్ డాబా నిర్వాహకులు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసర్చ్(ఐసిఎఆర్) – నేషనల్ మీట్ రీసర్చ్ ఇనిటిట్యూట్ (ఎన్ఎంఆర్ఐ) హైదరాబాద్ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభస్వామి దర్శించుకున్నారు. అనంతరం మంచి భోజనం కోసం గూగుల్ లో సెర్చ్ చేయగా ఎఫ్ టూ ఎఫ్ డాబా తారసపడింది. దీంతో పరిగి నుండి కోడంగల్ రోడ్‌లో ఉన్న ఎఫ్ టూ ఎఫ్ డాబా వారు చేరుకుని అక్కడి దాబా పరిసరాలను పరిశీలించారు. దాబా నిర్వాహకులు అబ్దుల్ బాసిత్, ఎండి అజీజ్, దుర్గా ప్రసాద్ లను డాబా యొక్క విశేషాలను అడిగి తెలుసుకున్నారు. దాబాను అందంగా, ఆహ్లాదకర వాతావరణం, పరిశుభ్రంగా ఉంచడం, స్థానికంగా రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొని వారికి ఉపాధి కల్పిస్తున్నట్లు నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా 12 మంది స్థానికులకు ఉపాధి అవకాశా లను కల్పించామని చెప్పారు. మంచి నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంతో సంతృప్తి చెందారు అధికారులు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఐసిఎఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిటిట్యూట్ 25వ వార్షికోత్సవ వేడుకలు గత నెల 22వ తేదీన నిర్వహించారు. ఈ వేడుకలలో ఐసిఎఆర్ డైరెక్ట్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాటక్ చేతుల మీదుగా ఎఫ్ టూ ఎఫ్ నిర్వాహకులు అబ్దుల్ బాసిత్, ఎండి అజీజ్, దుర్గా ప్రసాద్ ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారుల చేత ఉత్తమ పశంస పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా దాబాకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడంలో కాంప్రమైజ్ కామన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పెద్దేముల్ ముఖ్య నాయకులు

- తమ రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు పంపుతమని వెల్లడి
- తదుపరి నిర్ణయం త్వరలో వెల్లడిస్తామన్న నాయకులు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి09)ః పెద్దేముల్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ముఖ్య నాయకులుకార్య కర్తలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖను వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన గుర్తింపు లేదని, పోయిన అసంబ్లీ ఎన్నికలలో తమను కనీసం ఒక సామాన్య కార్యకర్తలుగా కూడా గుర్తించ లేదని, తమపై నమ్మకం అధిష్టానానికి లేదని, అలాంటప్పుడు ఈ పార్టీలో కొనసాగడం ఇష్టం లేకనే పార్టీకి రాజి నామ చేస్తున్నట్లు, అంతే కాకుండా కొందరు నాయకులు సునీతమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతామని చెప్పకనే చెప్పారు. మరి కొందరు ప్రస్తుతం బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న పట్నం. మహేందర్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తమని తెలిపారు.

ఏది ఏమైనా పట్నం సునీతా మహేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా భరిలో ఉన్నందున వీరంతా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వినికిడి, ఇంకోవైపు కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గపోరులో భాగంగా ఒక వర్గానికి చెందిన నాయకుడు వీరందరిని తనవైపు తిప్పుకొని కాంగ్రెస్ పార్టీలో తన సత్తా చాట్టాలని ఈ తతంగం అంతా నడిపిస్తున్నట్టు ఆ పార్టీ వారే బహిరంగంగా చేర్చించుకోవడం గమనార్హం..ఒక వేలా మీరు కాంగ్రెస్ పార్టీలో చేరితే పార్టీలో మీకు సము చిత స్థానం ఉంటుందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు వాళ్ళు సరైన సమాధానం చెప్పలేకపోయారు.పట్నం మహేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ గా ఉంటూ. ఆయన సతీమణి పట్నం సునీతా మహేందర్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా భరిలో ఉంటే ప్రజలు ఏపార్టీ కి ఓటు వేయాలి అనే సంధిగ్ధం లో ఉండి. ఓటు బ్యాంకు దెబ్బతినే ప్రమాదం లేకపోలేదు.రాజీనామా చేసిన నాయకులు మాత్రం తాము ఎ పార్టీలో చేరుతాము అన్న నిర్ణయాన్ని రెండు మూడు రోజుల్లో తెలుపుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ పశుఘానాభివృద్ధి చైర్మన్ గాజీపూర్ నారాయణ్ రెడ్డి,బీఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు డి. వై. నర్సిములు, సీనియర్ నాయకులు గేమ్యా నాయక్, ఇందూర్ ప్రకాష్, అంజిల్ రెడ్డి, నారాయణ్ గౌడ్,రాంచంద్రయ్య,ఆజాం ఖాన్,మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్, ఎంపీటీసీ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, ఎర్ర రవి, కె.విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాటు కొనసాగే తాండూరు గోశాలకు కొత్త కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా బాల్ రెడ్డి ఎన్నిక
- రెండేళ్ల పాటు పదవీ కాలం
- పోటాపోటీగా ఎన్నిక


గోశాల సేవసమితి అధ్యక్షునిగా బాల్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 09)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములోనీ సీతారాం పెట్ ప్రాంతంలో ఉన్న పాత తాండూరు వెళ్ళే మార్గంలో ఉన్న గోశాల సేవసమితికి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం రెండేళ్ల పాటు పదవీ కాలంలో కొనసాగనుంది.నాలుగు రోజుల క్రితం హోరాహోరీగా ఎన్నిక జరుగగా ఆరోజు అధ్యక్షునిగా సాయిపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కిరణ్, క్యాషియర్ గా మన్మోహన్ సారడా లను ఎన్నుకున్నారు .గతంలో కుడా ఒక్కసారి బాల్ రెడ్డి గోశాల సేవ సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఇప్పుడు రెండేళ్ల పాటు కొనసాగే కార్యవర్గంను ఎంపిక చేసినట్లు నూతన అధ్యక్షులు బాల్ రెడ్డి శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త కార్యవర్గం ఇప్పటి నుండి 2006 వరకు కొనసాగుతుంది అని బాల్ రెడ్డి పేర్కొన్నారు.గోశాల సేవ సమితి గౌరవ అధ్యక్షులుగా వినోద్ కుమార్ జైన్, అధ్యక్షులుగా బాల్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా మన్మోహన్ సారడా,లింగాదల్లి రవికుమార్, కార్యదర్శిగా కొత్రిక కిరణ్, సహాయ కార్యదర్శి గా కిశోర్ పటేల్,రమేష్ కుమార్,కోశాధికారిగా సంజయ్ సరడా, లీగల్ అడ్వైజర్ గా గుండప్పా, కార్యవర్గ సభ్యులుగా శెట్టి రమేష్, గోపాల్ కృష్ణ, నరేందర్ గౌడ్,విష్ణు రామ్ చౌదరి, బాలాజీ వెంకట్, మల్లికార్జున, విజయ్ కుమార్, ఓం ప్రకాష్ సోమని, వేణుగోపాల్ రెడ్డిలు రెండేళ్ల పాటు పదవీలో కొనసాగుతారని బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ ఎన్నికలు పోటపోటీగా జరుగగా కొందరు పోస్ట్ ల కోసం ఎంతో ఆసక్తి చూపగా మరి కొందరు కార్యవర్గం మెంబర్ గా ఉండడానికి ఇష్టపడడం కొసమెరుపు.

## సీసీ రోడ్ పనులు ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం.

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 09)ః తాండూరు మండలం మిటా బాస్ పల్లి గ్రామంలో తాండూర్ ఎమ్మెల్యే గుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షలు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. దీంతో శనివారం గ్రామ పెద్దలు పనులు ప్రారంభించారు. గ్రామపంచాయతీ నుంచి కరణ్ కోటు నాగప్ప ఇంటి నుంచి వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్ నిర్మాణ పనులు కొనసాగుతాయని తెలిపారు. పనులు ప్రారంభించిన వారిలో మాజీ సర్పంచులు మల్లప్ప, పెద్ద నరసింహులు, ఇస్మాయిల్ గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి, పెద్ద ఇస్మాయిల్, మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ జగదీష్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోవిందు, చిన్న నరసింహులు, తలారి రాములు, ఎం. రామప్ప, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అన్ని విధాల అభివృద్ధి పనులు అందరం కలిసికట్టుగా ఉండి నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా రాఘవేందర్



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 09)ః –బిజెపి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని మండల అధ్యక్షులు రాఘవేందర్ అన్నారు. పూడూరు మండలం బిజెపి నూతన మండల అధ్యక్షునిగా ఎన్కేపల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్ ను జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో కమిటీలు వేసి గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు పార్టీ ఏ కార్యక్రమాలకు పిలుపునిచ్చిన భాజపా నాయకులతో కలిసి ఐకమత్యంగా పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మల్లేష్ ముదిరాజ్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, జంగయ్య, శ్రీశైలం, రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పారా మిలటరీ బలగాలతో కవాతు

### పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి


దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పార మిలటరీ బలగాలతో పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09)ః దోమ మండల కేంద్రంలో దోమ మండల పరిధిలోని మోత్కూర్, దిర్సంపల్లి, రాకొండ, గ్రామాలలో రహదారుల, వీధుల గుండా శనివారం డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పారామిలటరీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల్లో అభద్రత భావాన్ని తొలగించేందుకే కేంద్ర పారామిలటరి బలగాలతో కవాతు నిర్వహిస్తున్నామని డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి అన్నారు. పోలీస్ సిబ్బందితో, కేంద్ర పారా మిలటరీ బలగాల తో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేలా ఎన్నికలపై ప్రజల్లో ఉన్న అభద్రతాభావం తొలగించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఆధ్వర్యంలో కేంద్ర పారా మిలటరీ బలగాలతోకవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు నిర్భయంగాఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలన్నారు. నాయకులు ఇచ్చే డబ్బులకు ఆశపడి విలువైన ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని నచ్చిన నాయకుని ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. పౌరులు ఎన్నికలనియమావళిని ఉల్లంఘించిన, గొడవలు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ఆనంద్ కుమార్ కేంద్ర పాల మిలిటరీ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

- భక్తులతో పోటెత్తిన ఆలయం - శివుని సన్నిధిలో ప్రత్యేక పూజలు అభిషేకం అర్చనలు

- భక్తులకు అన్నదాన కార్యక్రమం - మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 09): మండల పరిధిలో నందివనపర్తి గ్రామంలో నందీశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... శివ పార్వతి కళ్యాణమనేది దివ్యమైన జంట. శివుడు అతని భార్య యొక్క వివాహ వేడుక. శివరాత్రి సందర్భంగా మరసటి రోజు శివ కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఈ కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై .. వేద పండితులు భక్తులను ఆశీర్వదించారు. శివుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి. అభిషేకాలు అర్చనలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వారి కోరికలను తీర్చుకున్నారు.కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు సకల వసతులు కల్పించారు. ప్రతి సంవత్సరం నందీశ్వరాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడంలో మా కుటుంబ సభ్యులకు ఆనందంగా ఉంటుందని విలేకరులతో తెలిపారు. శివుడు ప్రజల ఆయురారోగ్యాలతో. రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని శివపార్వతులను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మూడేడ్ల వెంకట్ రెడ్డి. నెర్రె శ్రీశైలం. మాజీ ఉపసర్పంచ్ నక్క మహేందర్ యాదవ్ . కొండవురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

–చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 9) : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. సీనియర్ నేషనల్ క్రీడాకారుడు, దివంగత బోడ అనిల్ స్మారకార్థంగా 5వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీరదారుడ్యానికి దోహదపడుతాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. క్రీడలు అడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, వెంకటేశంగుప్తా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు చీలం ప్రతాప్‌రెడ్డి, సమతా సైనిక్‌దళ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచన్‌పల్లి రామస్వామి, మాజీ వార్డు సభ్యులు అనిల్, అంజయ్య, కుర్మ సంఘం అధ్యక్షులు రాము, అర్గనైజర్లు రాజు, సామేల్, వెంకటేష్, సిమోన్, రవి, మహేందర్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాలింగేశ్వర స్వామి సన్నిధిలో జిల్లాస్థాయి భజన పోటీలు

★ విజేతలకు బహుమతుల దాత దేవ శ్రీనివాస్ గౌడ్





కేశంపేట, మేజర్ న్యూస్, (మార్చ్ 9): మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో వెలసిన శ్రీమహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 7న అంగరంగ వైభవంగా చ రా డ వ ు ు చ్ ్ఛ ట గా ప్రార ంభ వుుయ్యాయి. బ్ర హ్మో త్స వా ల లో భాగంగా నేడు ఆదివారం రాత్రి 10 గంటలకు కాకునూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేవ లచ్చమ్మ కీర్తిశేషులు దేవ వెంకటయ్య గౌడ్ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవ శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి భజన పోటీలను నిర్వహిస్తామన్నారు.ఆసక్తి గల భజన కళాకారులు 116 రూపాయలు చెల్లించి తమ గ్రూపు పేరును 9666230472 ఫోన్ ద్వారా మరియు నేరుగా కలిసి నమోదు చేసుకోవాలని తెలిపారు.గెలుపొందిన విజేతలకు ఒకటవ బహుమతి రూ 15116, రెండవ బహుమతి రూ 11116,మూడవ బహుమతి రూ 9116,నాలుగవ బహుమతి రూ 7116,ఐదవ బహుమతి రూ 5116,ఆరవ బహుమతి రూ 4116,ఏడవ బహుమతి రూ 3116,8వ బహుమతి రూ 2116 నగదు పురస్కారాలను అందజేస్తామని ఆయన వివరించారు.ఈభజన పోటీలలో సమయపాలన పాటిస్తూ అధిక గ్రూపులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు - జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి







ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 09): గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని వారికి అవకాశాలు కల్పిస్తే మెరుగ్గా రాణిస్తారని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. చర్లపటేల్ గూడా క్రీడా ప్రాంగణంలో కార్తికేయ కళాశాల స్పోర్ట్స్ ఫెస్టివల్ కు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సాధించాలని దీనివల్ల వారి వ్యక్తిగత జీవితం కూడా ప్రకాశిస్తుందని పేర్కొన్నారు. యువత టీవీ, కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ లకు పరిమితి అవుతుండడంతో వారి శారీరక ఎదుగుదలకు అడ్డంకంగా మారుతుందని అన్నారు. బట్టి చదువులు తరగతి గదులకే పరిమితం అవడం వలన విద్యార్థులు క్రీడలకు నానాటికి దూరమవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కెరియర్ ను తీర్చిదిద్దుకోవటం అంటే చదువు ఒక్కటే కాదన్న వాస్తవాన్ని గ్రహించాలని సూచించారు. కళాశాలలో క్రీడలు తప్పనిసరి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్తికేయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రకాంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాండురంగారెడ్డి, ఏ ఓ కుమార్, యువజన విభాగం నాయకుడు జెర్కొని రాజు, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ యాదగిరి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షర భారత్ ఎంసీఏ,వీసీఓల సమస్యలను

# సీఎం దృష్టికి తీసుకెళ్ళాలి

ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి విన్నవించిన కోఆర్డినేటర్లు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 09): సాక్షర భారత్ మండల కోఆర్డనేటర్లు, గ్రామ కోఆర్డినేటర్ల సమస్యలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని శనివారం ప్రభుత్వ సలహదారుడు వేంనరేందర్‌రెడ్డికి కోఆర్డీనేటర్లు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...2010 సంవత్సరం నుండి 10 సంవత్సరాలు మండల స్థాయిలో మండలకోఆర్డినేటర్లుగా, గ్రామ స్థాయిలో విలేజ్ కోర్డినేటర్లుగా విధులు నిర్వహించామని వివరించారు. మా సేవలను గుర్తించి కోఆర్డినేటర్లను ఆదుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. సాక్షర భారత్ కోఆర్డనేటర్ల సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.సురేష్ కుమార్, జిల్లా నాయకులు బర్కం వెంకటేష్,నయింఖాన్, కె.భీమయ్య,రమేష్, పలు జిల్లాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వీరభద్రుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి : ముంగి జైపాల్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు వీరభద్రుని ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మంచిరేవులలోని వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆ పరమశివుని కరుణతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని వివరించారు. అనంతరం ఆయనను ఆలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 09) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది దంపతులు పార్వతి పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ శివాంజనేయ దేవాయంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చారు. భక్తులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని పునీతులయ్యారు. కల్యాణాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుంచే పూజలు ప్రారంభించారు. స్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పీఎస్ కుమార్, భోగాల శ్రీనివాస్, తలారి ప్రేమ్‌కుమార్, కొరివి గణేష్, బాహుబలి వినయ్, శర్మ, రాజారామ్, తలారి రమేష్, అరుణ్‌కుమార్, భోగాల బాలకృష్ణ, భోగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ప్రముఖ వక్త భాస్కర్ యోగి
- పిఎన్‌పిఎస్ ఆధ్వర్యంలో భజన భక్తులకు సన్మానం



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్ యోగి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 09)ఃహిందూ ధర్మ సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ వక్త భాస్కరయోగి అన్నారు. శుక్రవారం రాత్రి కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో కొలువైన పవిత్ర పుణ్య క్షేత్రం పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హిందూ బంధువులు, భజన భక్తుల ఆత్మీయ



భజన భక్తులను సన్మానిస్తున్న పీఎన్ పిఎస్ సంఘం.

సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వక్త భాస్కర్ యోగి మాట్లాడుతూ...హిందు సమాజాన్ని తట్టి లేపే వ్యక్తుల్లో భజన భక్తులు ముందుంటారని మరి అదేవిధంగా మహాశివరాత్రి సందర్భంగా శివుడి గురించి మరియు ఆధ్యాత్మికం హిందూ ధర్మం గురించి సంస్కృతి సాంప్రదాయాల ప్రతి ఒక్కరు పాటించాలని సూచించడం జరిగింది. అయోధ్యలో వెలసిన రామ మందిరం గురించి రాముడి గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొనేటి కిరణ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రలి ంగం, సాయికిరణ్, మైపాల్, స్థానిక ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమి టీ చైర్మన్ నర్సమ్మ రాములు, అంజలి గౌడ్, సంఘెం శ్రీనివాస్, పండరి భజన మం డలి భజన భక్తులు, కుల్కచర్ల స్నేహ కళా భజన మండలి, నిత్యానంద భజన మండలి, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, శివ భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూకైలాస్‌లో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

- వైభవంగా శివపార్వతుల కళ్యాణం
- నీటిమార్గం ద్వారా శివుడి దర్శనం
- నేటితో ముగియనున్న ఉత్సవాలు



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఆలయ దర్మకర్తలు,భక్తులు.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(మార్చి09)ః మండల పరిధిలోని అంతారం తండాలోని ద్వాదశి జ్యోతిర్లింగ దేవస్థానం భూకైలాస్‌లో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి యేడాది ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగాశనివారం భూకైలాస్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో శివపార్వతులను ఊరేగించారు. ఈ ఊరేగింపు సందర్భంగా పల్లకి ముందు కర్ణాటకకు చెందిన స్వాములుప్రత్యేక భజనలు చేశారు. పలువురు విద్యార్థులు కోలాటం ఆడారు. అనంతరం రవి పూజారి ఆధ్వర్యంలో శివపార్వ



స్వామి వారి పల్లకి సేవ.



స్వామి వారిని దర్శించుకుంటున్న జర్నలిస్టులు.

తుల కళ్యాణం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినభక్తులు నీటి మార్గం ద్వారా శివుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శంకర్ నాయక్,వాసుపవార్ నాయక్,మాజీ సర్పంచు రాంచందర్ ఉన్నారు.

# బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మున్సిపల్ కౌన్సిలర్ టి.శ్రీదేవి నియమాకం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి09)ఃభారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా వికారాబాద్ పట్టణానికి చెందిన వికారాబాద్ మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ టి.శ్రీదేవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి నియమాక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన టి.శ్రీదేవి శనివారం విలేకరులతో మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి,బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపొందేందుకు శక్తివంచన లేకుండా కృషి ఇస్తామన్నారు. పార్టీ ఏ పని అప్పగించిన చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# ఎస్సీ అట్రాసిటీ కేసుపై గ్రామంలోనే బహిరంగ విచారణ



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 09)ః మండల పరిధిలోని హరిదాస్ పల్లి గ్రామంలో ఈనెల 5 న గ్రామానికి చెందిన అమ్రుతమ్మ ఎస్సి (సామాజిక వర్గానికి చెందిన) అట్రాసిటీ కెసు నమెదు చెయ్యాలని కులం పేరు పెట్టి తిట్టాడని పిర్యాదు చేశారు. ఆ పిర్యాదు మేరకు శనివారం సిఐ రామక్రిష్ణ,ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్‌లు గ్రామానికి వెళ్లి బహిరంగ విచారణ చేపట్టారు. విచారణలొ గొడవ జరిగిన సమయంలో గ్రామానికి చెందిన దుబ్బ బాలప్ప బిసి కిష్టప్ప (యస్ సి) అనంతమ్మంమ (యస్ సి) ని విచారణ చేపట్టారు. విచారణలో బుతుమాటలు తిట్టలేదు కులం మతం పెరు కూడా అనలేదు అని విచారణలొ వెల్లడైంది. బైక్‌ను కర్రతో ధ్వంసం చెస్తున్నాడు బైక్ ను ఎందుకు కొడుతున్నావు అని అపాడానికి వెళ్లి కర్రతో కొట్టడానికి వచ్చాడని చెప్పారు. ఆ విచారణలో బూతుమాటలు తిట్టలేదు కులం పెరు పెట్టి తిట్టలేదు అని గ్రామస్తులు చెప్పారు.

# యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా పట్టించుకోని అధికారులు

## ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 9): అక్రమ ఇసుక వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా యథేచ్ఛగా కొనసాగుతుందని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక వ్యాపారం కొనసాగుతున్నా... పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక వ్యాపారులు సంబంధిత అధికారులకు అయానో, బయానో అప్పగించి తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారన్నారు. అక్రమ ఇసుక వ్యాపారులు పట్టపగలు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం ఇలాగే కొనసాగితే సంబంధిత అధికారుల తీరుకు నిరసనగా ఎంఐఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి దంపతులు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

పరిగి రూరల్ న్యూస్ (మార్చి 09)ః పరిగి మండలం సయ్యద్పల్లి గ్రామంలో మహాశివరాత్రి పండగ సందర్భంగాశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి వారి సతీమణి ఉమా రెడ్డి తో పాల్గొని మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి మనిషికి దైవభక్తి అనేది ఉండాలని భగవంతుడు మనకు ఎప్పుడు ఏదో ఒక రూపంలో గొప్ప సహాయం చేస్తాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం రెడ్డి పాల్గొనీ ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తి భావంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో సైదుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

- ఎస్ఐ విఠల్ రెడ్డి
- రెండు బైకులు స్వాధీనం, రూ.7,500 సీజ్



పట్టుబడ్డ పేకాటరాయుళ్లు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 09)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంకలాం గ్రామంలో శనివారం కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారంతో అక్కడ తనికీలు చేయగా ముగ్గురు పట్టుబడ్డట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించామని వారి నుండి రూ. 7,500, రెండు బైక్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిలో ముగ్గురు చిక్కగా మిగితా వారు పారిపోయినట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## జీవన్మరణ సమస్యగా మారిన ప్లాంట్‌ను తొలగించి

# జీవించే హక్కును కల్పించాలి

● రెడీమిక్స్ ప్లాంటును తొలగించాలని కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ



ధర్నా చేస్తున్న మహిళలు, కాలనీల జేఏసీ నాయకులు, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 09): కాలనీల ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన రెడీమిక్స్ ప్లాంటును తొలగించి జీవించే హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ కాచవాని సింగారం పంచాయతీ పరిధిలోని పలు కాలనీలకు చెందిన మహిళలు, ప్రజలు వందలాదిగా పాల్గొని ధర్నాకు దిగారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పరిధిలో కాలనీల జేపీసీ అధ్యక్షుడు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో రెడిమిక్స్ ప్లాంటును వెంటనే తొలగించి జీవించే హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. అనంతరం అపర్ణ రెడ్ మిక్స్ ప్లాంట్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. గ్రామంలో ఇటీవల వెలసిన అన్నపూర్ణ రెడీమిక్స్ ప్లాంట్ వల్ల బతకలేని పరిస్థితి నెలకొందని, పచ్చని వాతావరణం కలుషితమై దుమ్ముదులిగా మారిందని, దీంతో అనేక ఆరోగ్య సమస్యల కారణంగా ఉండలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. జనావాసాల నడుమ ఉన్న ప్లాంట్ నుండి వచ్చే దుమ్ము దూళితో దురద, శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల కాలనీకి చెందిన ఓ మహిళ మృతికి కూడా ప్లాంట్ నుంచి వచ్చే దుమ్ముదూళే కారణమని డాక్టర్లు తేల్చినట్లు చెప్పారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్ ని తొలగించేందుకు కాలుష్య నియంత్రణ మండలి విచారణ జరిపి వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి అధికారుల నుండి గ్రామస్థాయి వరకు ఫిర్యాదు చేసినప్పటికి రెడిమిక్స్ యజమాన్యానికే వత్తాస్ పలకడం ప్రజల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. కాలనీలా జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నా, ర్యాలీకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్, బీజేపీ నాయకులు బసవరాజు గౌడ్, మద్దతు తెలిపారు. ప్లాంట్ తొలగించే వరకు ఉద్యమాన్ని ఆపకుండా పోరాటానికి దిగాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## వరల్డ్ బుక్ రికార్డుకి ఎంపికైన సూక్ష్మ చిత్రకారుడు అశోక్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 09): దౌల్తాబాద్ మండలం యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు సున్నపు అశోక్ తను విభిన్నమైనటువంటి సూక్ష్మ చిత్రకళలలో రాణిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. గ్రామీణ ప్రాంతంలో ఉండి తన హస్త కళా కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించేందుకు పరితపిస్తున్నడు. చిన్నప్పటి నుండి విభిన్న మైన చిత్రకళలలో మంచి ప్రావీణ్యం సాదించారు. ఇప్పటికే కుంచెతో బొమ్మెలు గీసి వృధా వస్తువులతో వివిధ సూక్ష్మ కళఆకృతులను తయారు చేసి సూక్ష్మచిత్రకళారుడిగా మంచి పేరును తెచ్చుకున్నారు. తన కుంచె ద్వారా రంగులను పెన్సిల్, పెన్నులను ఉయోగించి దేశభక్తి, దైవభక్తి, మతసామరస్యం, జాతీయ భావం ఉట్టిపడేల బొమ్మలు గీయడంలో అశోక్ ది అందివేసిన చేయి. శుద్ధ ముక్కలు చింత గింజ కోడిగుడ్డు రావి ఆకులు అరటి పండ్లు అట్ట ముక్కలు కట్టే పుల్లలు ఐస్ క్రీం పుల్లలు టూత్ పిన్నులు బిస్కెట్లు ఆటా వస్తువులు సైతం అశోక్ చేతిలోపడితే అద్భుత కళాఖండంగా రూపాంతరం చెందుతుంది. చిత్రకళ సూక్ష్మచిత్ర కళలలో నిష్టాతుడైన అశోక్‌కి వరల్డ్ అచీవర్ బుక్ రికార్డ్‌లో చోటు సంపాదించారు. అమెరికా కేంద్రంగా వెలుబడిన వరల్డ్ అచీవర్ బుక్ రికార్డ్ సంస్థ వారు



ధ్రువీకరణ పత్రాన్ని కొరియర్ ద్వారా పంపినట్లు అశోక్ తెలిపారు. ఈ మేరకు అశోక్ మాట్లాడుతు ప్రపంచ రికార్డుల పుస్తకంలో తన పేరును నమోదు చేసుకున్న వరల్డ్ అచ్వర్ బుక్ ఆఫ్ రికార్డు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు నాకు చాలా సంతోషంగా ఉంది భవిష్యత్తులో మరిన్ని వరల్డ్ రికార్డులు సాధించి మా ఊరికి మా ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తాను అని అన్నారు. దాతలు నా స్థితిగతులను గుర్తించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తే నా హస్తకులకి గిన్నిస్ రికార్డు సాధించే దిశగా కృషి చేస్తానంటున్నారు. ప్రపంచ రికార్డ్ సాధించినందుకు తన తల్లి దండ్రులు బందు మిత్రులు హర్షం వ్యాక్తం చేశారు. స్థానిక ఉపాధ్యాయులు గ్రామస్తులు కళాభిమానులు పలువురు అశోక్‌ని అభినందించారు.

## ఉమ్మడి పాలమూరు పార్లమెంట్ సభ్యునిగా చల్లా వంశీచంద్ర రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

● కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గూడ వీరేశం



కేశంపేట్, మేజర్ న్యూస్ (మార్చ్ 9):మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా చల్ల వంశీ చందర్ రెడ్డి పేరును తొలి విడత లిస్టులో నియమించిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ, శ్రీ రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు కార్గే, కే పి వేణు గోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ గారికి అలాగే తెలంగాణ ఇంచర్జ్ దీప దాస్ మున్సి గారికి కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ నుండి హృాఎయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలాగమోని గిరి, మండల్ బీసీ కమిటీ అధ్యక్షులు రావుల పెంటయ్య ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కృాఎష్ణ, కొత్తపెట్ యుత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ ,నరేష్ పాల్గొన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన పార్లమెంట్ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం తెలిపారు. వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలు గ్రామ కమిటీలు మహిళా కమిటీ లు యువజన కమిటీలు అనుబంధ సంస్థలు అన్నీ ఏకమై భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృాఎషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

## ధరణి ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియ గ్రామాల్లో శనివారంతో ముగిసింది

### ధరణి ఫిర్యాదుల పరిశీలన ముగిసిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: తాసిల్దార్ గౌతమ్ కుమార్



మొయినాబాద్ మేజర్ న్యూస్.... ధరణి ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియ ఈ నెల 9 తేదీ శనివారంతో ముగిసిందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని మొయినాబాద్ తాసిల్దార్ గౌతం కుమార్ అన్నారు శనివారం మండల పరిధిలోని తోల్కట్ట సురంగల్ మేడిపల్లి మోత్కుపల్లి గ్రామాల్లో తాసిల్దార్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో ధరణి ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో మొత్తం 2246 ఫిర్యాదులు ఉండగా వాటిలో ప్రభుత్వం నిర్ణయించిన ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ముగిసేనాటికి581 ఫిర్యాదులు పరిశీలించడం జరిగిందన్నారు అయితే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది అన్నారు కానీ ధరణిలో ఎవరికీ ఏ సమస్యలు ఉన్నా తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ఆ ఫిర్యాదును బట్టి గ్రామాల్లోకి మళ్లీ తాసిల్దార్ లేదా ఆర్ఐలతో విచారించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు డిప్యూటీ తాసిల్దార్ వినోద్ కుమార్ ఆర్ఐ చంద్ర మోహన్ పాల్గొన్నారు.



## కొత్తపేట, అల్వాలలో శివరాత్రి ఉత్సవాలు

● జోరుగా ఎడ్లతో గుండు లాగుడు, రైతు సంబరాలు

● ముఖ్య అతిథి జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



కేశంపేట్ ,మేజర్ న్యూస్, (మార్చ్ 9) : మహాశివరాత్రి సందర్భంగా కొత్తపేట, మరియు అల్వాల గ్రామం లో శ్రీ మహాలింగేశ్వర స్వామి శివాలయం, ఆలయాల పరిధిలో ఎడ్ల పందాల గుండు లాగుడు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి , కొత్తపేట మాజీ సర్పంచ్ జగదీశ్వరప్ప, అల్వాల ఎంపీటీసీ సురేష్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, రైతులు మండల పరిధిలోని ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యం..



శిరీష

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 09): వివాహిత అదృశ్యమైన ఘటన శనివారం కరణ్ కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఎల్మకన్య గ్రామానికి చెందిన శిరీష భార్య భర్తల మధ్య మనస్పర్ధం ఏర్పడి మార్చ్ 5వ తేదీ సాయంత్రం మూడు గంటల 30 నిమిషాల సమయాలలో ఇంటి నుండి బయలుదేరి వెళ్లిపోయిందని, ఆ రోజు నుండి బంధువుల దగ్గర, చుట్టూ పక్కల ప్రాంతాలలో వెతికిన,ఆచూకీ అర తీయగా భార్య శిరీష ఆచూకీ దొరకకపోవడంతో భర్త తిరుమల శ్రీనివాస్ శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి పేర్కొన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన బొడ్డు శ్రీశైలంపై అనుమానం ఉందని భర్త శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కారు ఢీ గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 09) : అనీయంత్రిత పద్ధతిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తిని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజగూడ లో జరిగింది. పోచారం ఐటిసి ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాలు... హైదరాబాద్– వరంగల్ జాతీయ రహదారి (163) అన్నోజిగూడ ఎన్.టీ.పీ.సీ చౌరస్తా సమీపంలో రోడ్డుపై గుర్తుతెయని ఓ వ్యక్తి అనీయంత్రిత పద్దతిలో నడుచుకుంటూ వెళ్తుండగా ఘట్‌కేసర్ నుండి ఉప్పల్ వైపు వెళుతున్న (టీఎస్ 27 బీ 2613) కారు ఢీ కొట్టింది. దీంతో వ్యక్తి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వైట్ కలర్ షర్టు, బ్రౌన్ కలర్ నైట్ పాయింటు ధరించి ఉన్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# యాచారం గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం

**- ఎస్సై వెంకట్ నారాయణకు. డాక్టర్ యశోదకు శాలువాతో సన్మానం - విద్యార్థులు బాగా చదువుకోవాలి : ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య**



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 09): యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శంషాబాద్ శనివారం నాడు పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాచారం ఎస్సై వెంకట్ నారాయణ మరియు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ యశోద. సూపర్వైజర్ కె విజయ హాజరయ్యా రు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.... విద్యార్థులు అపజయాలతో కృాఎంగిపోరాదని, వెనుకడుగు వేయకుండా ముందుకు సాగి విజయాన్ని అందుకోవాలని సూచించారు. డాక్టర్ కె. యశోద మాట్లాడుతూ సరైన నిద్రతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఎటువంటి మానసిక ఒత్తిడులకు గురికాకుండా పరీక్షలను సమర్థవంతంగా రాయాలని సూచించారు. కళాశాల హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ ఇంచార్జి ఎం. రాజారావు గారు సంస్థ తరువున ప్రవేశ పెడుతున్న వివిధ రకాల కోర్సుల గురించి మరియు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి తెలియ జేశారు. గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో తెలియజేశారు. సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులను శాల్వాతో ప్రిన్సిపాల్ కూకుంట్ల యాదయ్య తో పాటు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారితకోసం నారీ శక్తి ఫిట్‌నెస్ - మండల అభివృద్ధి అధికారి సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 09): మహిళల్లో క్రీడా స్ఫూర్తి, శక్తి సామర్థ్యాలు పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు నార్టీ శక్తి ఫిట్‌నెస్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయని ఎంపీడీవో సరిత పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని మహిళా గురుకుల పాఠశాల ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో 15 నుండి 29 వయసు గల మహిళలకు 500 మీటర్ల పరుగుపందెం నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళల శక్తి, సామర్థ్యానికి నిదర్శనమని, సాధారణ శారీరక శ్రమ భాగస్వామ్యం పెంపొందించడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. మహిళ సాధికారిత, మెరుగైన ఆరోగ్యం, విశ్వాసం వ్యాప్తి చెందుతాయన్నారు. పరుగుపందెంలో విజేతలుగా నిలిచిన మహిళలకు డైరెక్టర్ విజయరామారావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నెహూకేంద్ర స్టేట్ కోఆర్డినేటర్ విజయరమరావు, ఏపీయం కవిత, టీఎస్ఆర్‌డబ్ల్యూ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పీడి ఎల్.శేఖర్, పీఈటీలు శ్రావణి, హర్షిక, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్,సీసీలు, మహిళా సంఘాలు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళ దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ నాగమణి బాలయ్యకు సన్మానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 09): అంతర్జాతీయ మహిళ దినోత్సవం ,మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల ఓంకారేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ సర్పంచ్ అంబోజి నాగమణి బాలయ్య యాదవ్‌ను సన్మానించారు. ఈందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ..రావిరాల గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భోద మాధవరెడ్డి, గోనమోని బాలరాజ్, చింతల సదానందరెడ్డి, సౌకుంట్ల శ్రీనివాస్, జగమోని కృష్ణారెడ్డి, ఉప్పరి నాగేష్, జింతల నర్సింహ్మారెడ్డి, గోనమోని రాజు, ఉడుకుల శేటప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 9) ః చేవెళ్ల మండలం దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన తెలంగాణ పంచాయతీ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్‌గా నియమించింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పెద్దలకు రుణపడి ఉంటానన్నారు. సన్మానించిన వారిలో పీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మున్నూర్ నర్సింలు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# 15న చేవెళ్లకు మందకృష్ణ మాదిగ రాక




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 9) ః ఈనెల 15న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు క్యాసారం శంకర్‌రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్‌కుమార్ తెలిపారు. చేవెళ్లలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.... ఈనెల 15న జరిగే పార్లమెంట్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంపీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రవీణ్‌మాదిగ, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్, నాయకులు దశరాథ్, హరి తదితరులు ఉన్నారు.

# భార్యతో గొడవపడి ఉరి వేసుకొని వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్09):ఓ వ్యక్తి తన భార్యతో గొడవపడి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ కు చెందిన జ్యోతి, సూరజ్ లాల్(21) ఒక సంవత్సరం క్రితం పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. ఆమె తన భర్తతో కలిసి పది రోజుల క్రితం జీవనోపాధి కోసం తుక్కుగూడకు వచ్చి తుక్కుగూడ లోని కేఎల్ఆర్ ఫామ్ హౌస్ సమీపంలో నర్సరీలో పనిచేస్తున్నారు. గత రెండు మూడు రోజుల నుండి తన భర్త సూరజ్ మద్యం తాగి ఇంటికి వస్తున్నాడని,ఈనెల 8న రాత్రి 10 గంటల సమయంలో తన భర్తను అడగడంతో గొడవ పడి తన భార్య జ్యోతిని కొట్టి బయటకు పంపించాడు. ఇంట్లోకి రావద్దని చెప్పి ఇంటిని లోపల నుంచి తాళం వేసుకున్నాడు. అప్పుడు వారి పోరుగున ఉన్న సోదరి వచ్చి ఈ సమస్య గురించి ఉదయం మాట్లాడదాం అని చెప్పి జ్యోతిని వారి గదికి తీసుకెళ్లింది. మరుసటి రోజు 9న ఉదయం 7:30 గంటల సమయంలో జ్యోతి నిద్రలేచి తన గదిలోకి వెళ్లి కలుపుకోట్టగా తన భర్త తలుపు తీయకపోవడంతో, కిటికీ దగ్గరకు వెళ్లి చూడగా, తన భర్త చీరతో ఉరివేసుకొని కనిపించాడు. ఆమె వెంటనే తన సోదరికి సమాచారం అందించగా. ఆమె సోదరి,ఆమె బావ సహాయంతో అతన్ని కిందకు దించి తన భర్త చనిపోయినట్లు గమనించారు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని జ్యోతి పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దర్గాలో రౌడీ షీటర్ దారుణ హత్య



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్09): ఓమర్ కాలనీ దర్గా ప్రాంగణంలో కాలా పత్తర్‌కు చెందిన రౌడీ షీటర్ ను గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేశారు. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పహాడిషరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాల పత్తర్ పోలీసుస్టేషన్ రౌడీ షీటర్ మొహమ్మద్ ఉస్మాన్(32) గత సంవత్సరం కాలంగా పహాడిషరీఫ్ ఓమర్ కాలనీ లోని దర్గా కు వస్తూ పోతున్నాడు. శనివారం దర్గా లో ఓ వ్యక్తి ని ఇద్దరు హత్య చేసి పరారు అయ్యారని స్థానికులతో సమాచారం అందుకున్న మహేశ్వరం జోన్ ఏసీపీ లక్ష్మి కాంత్ రెడ్డి, పహాడిషరీఫ్ ఇన్స్పెక్టర్ గురువా రెడ్డి, ఎస్ ఐ మధుసూదన్, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా, మృతుడు కాల పత్తర్ పోలీసుస్టేషన్ రౌడీ షీటర్ మొహమ్మద్ ఉస్మాన్ గా గుర్తించారు. క్లూస్ టిమ్ డాగ్ స్క్వాడ్ లతో ఆధారాలను సేకరించి,మృతదేహాన్ని ఉస్మానియా మార్చురికి తరలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టిమ్ లను ఏర్పాటు చేశామని, ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు,100కు సమాచారం ఇవ్వాలని ఏసీపీ తెలిపారు. ఈ హత్యపై పహాడిషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి విరాళం అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 9 ) స్వాతంత్ర సమరయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు కోసం ఆమనగల్లు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, శేట్టి పల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం విరాళం అందజేశారు. ఆమనగల్లు మండలం చరికొండ గ్రామస్తులు చెట్టిపల్లి మాజీ సర్పంచి గోదాదేవి సత్యంను కలిసి జోతి రావు పూలే విగ్రహా ఏర్పాటుకు సహకరించాలని కోరగ వెంటనే స్పందించి ఆయన రూ10116/- లను యువ క్రాంతి యువజన సంఘం సభ్యులకు నగదు రూపేనా ఇవ్వడం జరిగింది.